రెండో రోజూ కొనసాగిన ఆయా, టీచర్ల దీక్ష

రిలే దీక్షలో పాల్గొన్న అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు

- అంగన్‌వాడీ సెంటర్లు బంద్ చేసినా పట్టించుకోని అధికారులు

కోల్‌సిటీ, డిసెంబర్ 6: గోదావరిఖని విఠల్‌నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రం హెల్పర్ జగదీశ్వరి న్యాయ పోరాటం ముదురుతుంది. రెండో రోజూ కూడా హెల్పర్ జగదీశ్వరికి మద్దతుగా శుక్రవారం టీచర్లు, సహాయకులు అంగన్‌వాడీ కేంద్రాలను మూసివేసి విఠల్‌నగర్‌లోని ఐసీడీఎస్ రామగుండం ప్రాజెక్టు కార్యాలయంకు చేరుకొని ఆందోళన చేపట్టారు. హెల్పర్ జగదీశ్వరి గత 12 ఏళ్లుగా అదే సెంటర్‌లో పని చేస్తుండగా, తనను కాదని మార్కండేయ కాలనీలోని మరో అంగన్‌వాడీ సెంటర్ హెల్పర్‌కు పదోన్నతి ఇచ్చి ఇక్కడకు బదిలీ చేయడం వివాదాస్పదమైంది. తనకు న్యాయం చేయాలని జగదీశ్వరి జిల్లా సంక్షేమాధికారి, కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ప్రయోజనం కనిపించలేదు. దీనితో హెల్పర్ జగదీశ్వరి తనకు న్యాయం చేయాలంటూ గోదావరిఖనిలోని ఐసీడీఎస్ కార్యాలయం వద్ద దీక్ష చేపట్టింది. ఆమెకు మద్దతుగా టీచర్లు, ఆయాలు వందల సంఖ్యలో చేరుకొని మద్దతు పలికారు. కార్యాలయం వద్ద ఆందోళనకర వాతావరణం నెలకొన్నప్పటికీ స్థానిక సీడీపీవో గానీ, జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ గానీ తమకేమీ పట్టనట్టు వ్యవహరించడంతో ఆందోళనకారులు మరింత ఆగ్రహానికి లోనయ్యారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు దీక్షను కొనసాగించి చివరకు అలసి సొలసి వెళ్లిపోయారు. అధికారులు ఇదే ఉదాసీనత ప్రదర్శిస్తే జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేపడుతామని ముక్తకంఠంతో తేల్చి చెప్పారు.

సమీక్షలో పాల్గొన్న అధికారులు

రక్షణ, సింగరేణి డే పై జీఎం సమీక్ష

యైటింక్లయిన్‌కాలనీ, డిసెంబర్ 6: 55వ వార్షిక రక్షణ వారోత్సవాలు, ఈనెల 23న సింగరేణి డే వేడుకల నిర్వహణపై ఆర్జీ–2 జీఎ బండి వెంకటయ్య డివిజన్ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. శుక్రవారం జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఈ నెల 9 నుంచి 21 వరకు 55వ వార్షిక రక్షణ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో రక్షణ కమిటీ డివిజన్ పరిధిలోని అన్ని గనులు, డిపార్టుమెంట్ల భద్రత, ప్రమాదాల తగ్గింపు, ఆరోగ్య భద్రత అలవాట్లపై తనిఖీ చేసి పలు సూచనలు చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా కమిటీ సభ్యులు తనిఖీలో తీసుకోవలసిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ నెల 23న నిర్వహించనున్న సింగరేణి డే వేడుకల ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. వేడుకలకు ఏలాంటి ఇబ్బందికలుగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా నేడు అల్లూరు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో ప్రభావిత, కార్మిక కుటుంబాలు అధిక సంఖ్యలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఓసీపీ–3 ప్రాజెక్టు అధికారి మధుసూధన్, వీకేపీ గని అధికారి నెహ్రూ, రక్షణాధికారి సంతోష్ కుమార్, ఇంజినీర్ నర్సింహారావు, డీజీఎం(సి) ధనుంజయ్, డీజీఎం(ఎ) ఎర్రన్న, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, డీజీఎం (ప) ఎస్. అనిల్ కుమార్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాభీష్టానికి అనుగుణంగా పాలన

ఎమ్మెల్యే విజయ రమణారావు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే

పెద్దపల్లి టౌన్, డిసెంబర్ 6: ప్రజాభీష్టానికి అనుగుణంగా కాంగ్రెస్ పాలన సాగుతున్నదని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. పెద్దపల్లి నియోజకవర్గంపై మమకారంతో సీఎం రేవంత్‌రెడ్డి దాదాపు రూ. 9 వందల కోట్ల నిధులు కేటాయించారని తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పనతో పాటు రోడ్లు, ఇతర అభివృద్ధి పనులకు పెద్ద మొత్తంలో నిధులు కేటాయించినట్లు వెల్లడించారు. సీఎం సభను విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, నాయకులు బొడ్డుపల్లి శ్రీనివాస్, తాళ్ల కల్యాణ్, కొలిపాక సంపత్, జావీద్, మల్లయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యుడు కొంకటి లక్ష్మీనారాయణ

కాల్వశ్రీరాంపూర్: అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే

అంబేద్కర్ ఆశయ సాధనకు పాటుపడాలి

కాల్వశ్రీరాంపూర్, డిసెంబర్ 6:రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. కాల్వశ్రీరాంపూర్‌లో అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు గోపగాని సారయ్యగౌడ్, నూనేటి సంపత్, మాజీ జడ్పీటీసీలు వంగళ తిరుపతి రెడ్డి, లంక సదయ్య, ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, తహసీల్దార్ వకీల్, పాక ఉమామహేశ్వర్, మాదాసి సతీశ్, గాజనవేన సదయ్య, పాల రాజేశం పాల్గొన్నారు.

గోదావరిఖని : నివాళులర్పిస్తున్న నాయకులు

దేశానికి దిక్సూచి అంబేద్కర్

పెద్దపల్లి టౌన్, డిసెంబర్ 6: దేశానికి దిక్సూచి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు కొంకటి లక్ష్మీనారాయణ కొనియాడారు. జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగం అందించిన ఘనత అంబేద్కర్‌కు దక్కుతుందన్నారు. అమర్ నగర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్, దళిత సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.నాయకులు ఈర్ల సురేందర్, బెక్కం ప్రశాంత్, వినయ్‌కుమార్, కైలాసం, బాపయ్య, రామిల్ల బాపు, పెరుక రాజేశం, అధికారులు డీఎస్పీవో నాగ్గెలేశ్వర్, వెంకటేశం, రాజశేఖర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు నివాళి

జూలపల్లి, డిసెంబర్ 6 : ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో జూలపల్లి పాత బస్టాండ్ ప్రాంతంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్, అధికారులు, నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ధూళికట్ట విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్‌రావు, ఎంపీడీవో పద్మజ, మండల వైద్యాధికారి సంపత్‌రెడ్డి, ఏఎస్ఐ భాస్కర్, నాయకులు మొ గురం రమేశ్, దారబోయిన నరసింహం, దండె వెంకటేశం, కొమ్ము పోశాలు, కొప్పుల మహేశ్, మానుమండ్ల శ్రీనివాస్, మామిడిపెల్లి చంద్రశేఖర్, నెరువట్ల ఆనంద్, కంకణాల జ్యోతిబసు, సీపెల్లి గోపాలకృష్ణ పాల్గొన్నారు.

సుల్తానాబాద్ రూరల్, డిసెంబర్ 6: గర్రెపల్లిలో అధికారులు, నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల మాల వేసి నివాళులర్పించారు. ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాశ్‌రావు, ఎంపీడీవో దివ్యాదర్శన్ రావు, నాయకులు కల్లెపల్లి జానీ ఉన్నారు.

ధర్మారం,డిసెంబర్ 6: బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండలంలోని అధికారులు, నాయకులు, ఉపాధ్యాయులు అంబేద్కర్ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ధర్మారం ఏఎంసీ చైర్మన్ లావుడ్యా రూప్లానాయక్, నాయకులు పాల్గొన్నారు.

ఎలిగేడు, డిసెంబర్ 6 : ఎలిగేడు మండల కేంద్రంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. బస్టాండ్ ఆవరణలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. న్యాతరి పోచాలు, కాంపెల్లి బాపయ్య, బాసంపెల్లి వినోద్, గొల్లె లక్ష్మణ్, న్యాతరి రమేశ్, చెదల రాజేశం, సుంకెనపెల్లి మొగిళి, నాయకులు,ముంజంపెల్లి లక్ష్మణ్, చెవుల అజయ్ పాల్గొన్నారు.

సుల్తానాబాద్, డిసెంబర్ 6 : డాక్టర్ అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సుల్తానాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మీరాజమల్లు అన్నారు. సుల్తానాబాద్‌లో అంబేద్కర్ విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఓదెల మాజీ జడ్పీటీసీ గంట రాములు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంకెనపల్లి లక్ష్మణ్, న్యాతరి ప్రభాకర్, న్యాతరి శ్రీనివాస్, చిలుక రాజేశం, కల్లెపల్లి దేవేందర్, అర్నకొండ నర్సయ్య, రుద్రారపు కనకయ్య, అబ్దుల్ హకీం, ఎనగందుల నాంపెల్లితో పాటు తదితరులున్నారు.

జూలపల్లి: నివాళులర్పిస్తున్న నాయకులు

మంథని : నివాళులర్పిస్తున్న నాయకులు

మంథని, డిసెంబర్ 6: డాక్టర్ బీఆర్. అంబేద్కర్ వర్ధంతి వేడుకలను మంథనిలో వివిధ పార్టీల రాజకీయ నాయకులు, కుల సంఘాల నాయకులు శుక్రవారం నిర్వహించారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించడంతో పాటు భారత రాజ్యాంగాన్ని రచించి ఈ దేశ ప్రజలకు అంబేద్కర్ చేసిన మేలును వివరించారు. బీఆర్ఎస్ నాయకులు ఎగోలపు శంకర్‌గౌడ్, తగరం శంకర్‌లాల్, కనవేన శ్రీనివాస్‌యాదవ్, కాయితీ సమ్మయ్య పాల్గొన్నారు.

గోదావరిఖని, డిసెంబర్ 6: సింగరేణి ఆర్జీ–1 ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గోదావరిఖనిలో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. ఆర్జీ–1 డీజీఎం కిరణ్‌బాబు కూరగాయల మార్కెట్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. డీజీఎం ఫారెస్ట్ బానోతు కర్ణ, ఎస్సీ, ఎస్టీ సంఘం సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు జనగామ నర్సయ్య, గంగారపు లింగామూర్తి, ఈర్ల రాజేశ్, యాట ఓదెలు, గడ్డం శంకర్, రమేశ్, రాజేందర్, రాజేశ్ ఉన్నారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. సింగరేణి ఆర్జీ–3 యూనియన్ బ్రాంచీ కార్యాలయం(కేఎల్ మహేంద్ర భవన్)లో జరిగిన యూనియన్ కేంద్ర కమిటీ సమావేశంలో ఆయన అంబేద్కర్ వర్ధంతి వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. ఇక్కడ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, నాయకులు వైవీ రావు, కే సారయ్య, మడ్డి ఎల్లాగౌడ్, కందికట్ల వీరభద్రం, ముస్కె సమ్మయ్య, తదితరులు ఉన్నారు.

జ్యోతినగర్(రామగుండం), డిసెంబర్ 6: రామగుండంలోని అంబేద్కర్‌చౌక్ మసీద్ కార్నర్‌లో ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రామగుండం నగరపాలక సంస్థ అధ్యక్షుడు కుక్క గంగాప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 22వ డివిజన్ కార్పొరేటర్ కౌశికలత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఇక్కడ ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి నాయకులు బుషిపాక సంతోశ్, నిమ్మరాజుల రవి, గంగారాం, జరుపుల శ్రీను, సిద్ధేశ్వర్, తిరుపతి, సమ్ము, తదితరులు ఉన్నారు.

ఫర్టిలైజర్‌సిటీ, డిసెంబర్ 6: గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఇక్కడ బార్ అసోసియేషన్ ఇన్‌చార్జి అధ్యక్షుడు రామటెంకి శ్రీనివాస్, ఇన్‌చార్జి ప్రధానకార్యదర్శి పులిపాక ప్రవీణ్‌కుమార్, ఎం వరలక్ష్మి, సీనియర్, జూనియర్ న్యాయవాదులు ఉన్నారు.

రామగిరి, డిసెంబర్ 6: సెంటినరీకాలనీ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కాపురబోయిన భాస్కర్ స్థానిక నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ నాయకులు మేదరబోయిన కుమార్, బుర్ర శంకర్ గౌడ్, దామెర శ్రీనివాస్, తిరుపతి, గాజుల ప్రసాద్, ధర్ముల రాజసంపత్, మేడగొని రాజన్న, చెల్కల జవహర్, తుమ్మల అశోక్, సదానందం, రొడ్డ శ్రీనివాస్ తదితరులున్నారు. కల్వచర్లలో జనగామ రవికుమార్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ మాజీ ఎంపీటీసీ మెట్టు కిట్టు, కన్నూరి సది, ఇరుగురాల సంపత్, కుమారసామి, శంకర్, మల్యాల పరశురాం, రాజు,ప్రభాకర్, భూమయ్య, మొండయ్య, నర్సయ్య, రాములున్నారు.

కమాన్‌పూర్, డిసెంబర్ 6: మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి, జూలపల్లిలోని ఆదర్శ నగర్‌లో అంబేద్కర్ విగ్రహానికి, గుండారంలో జూనియర్ కళాశాలకు వెళ్లే దారిలో అంబేద్కర్ విగ్రహాలకు దళిత సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల బాధ్యులు వేర్వేరుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రైల్వే గుర్తింపు ఎన్నికల్లో 81శాతం పోలింగ్

ప్రచారంలో సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు

జ్యోతినగర్(రామగుండం), డిసెంబర్ 6: దేశవ్యాప్తంగా మూడు రోజులులుగా నిర్వహిస్తున్న రైల్వే గుర్తింపు సంఘం ఎన్నిక పోలింగ్ శుక్రవారంతో ముగిశాయి. దక్షిణ మధ్య రైల్వే రామగుండం రైల్వేస్టేషన్ బ్రాంచీ పరిధికి స్థానిక రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో మొత్తం 712 ఓట్లకు గాను 577 ఓట్ల పోలింగ్‌తో 81శాతం పోలింగ్ జరిగింది. ఈ నెల 4న 315 ఓట్లు, 5న 201 ఓట్లు, 6న 61ఓట్లు పోలయ్యాయి. చివరి రోజుల పోలింగ్‌లో కేవలం రన్నింగ్ స్టాఫ్ లోకోపైలట్లకు ఓటు హక్కును అవకాశం కల్పించారు. మొత్తం లోకో పైలట్లు, అసిస్టెంట్ పైలట్లతో కలిపి 100ఓట్లకు గాను 61మంది మాత్రమే తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల బరిలో సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్(ఎస్‌సీఆర్ఎంయూ), దక్షిణమధ్య రైల్వే కార్మిక సంఘ్(డీఎంఆర్‌కేఎస్), ఇండియన్ రైల్వే మజ్దూర్ యూనియన్(ఐఆర్ఎంయూ), రేల్ మజ్దూర్ యూనియన్(ఆర్ఎంయూ), సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్(ఎస్‌సీఆర్ఈఎస్)లు పోటీబరిలో నిలిచాయి. ఎన్నికలకు రామగుండం బ్రాంచీ తరుపున ఎన్నికల అధికారిగా హైదరాబాద్ రైల్వే స్టేషన్ డైరెక్టర్ ఎ రాజేంద్రబాబు వ్యవహరించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

జూలపల్లి, డిసెంబర్ 6 : వడ్కాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థి కెక్కర్ల హరికృష్ణ రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం దూస రమేశ్, పీడీ మహేందర్ తెలిపారు. అండర్–17 విభాగంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపాడు. ఆర్మూర్‌లో ఈ నెల 7, 8, 9 తేదీల్లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఉమ్మడి జిల్లా తరపున పాల్గొననున్నాడు. ఈ సందర్భంగా హెచ్ఎం, పీడీ, ఉపాధ్యాయులు హరికృష్ణను అభినందించారు.

ట్రినిటిలో సెల్ఫ్ ఎంపవర్‌మెంట్‌పై వర్క్‌షాప్

సదస్సులో పాల్గొన్న విద్యార్థినులు

పెద్దపల్లి, డిసెంబర్6: జిల్లా కేంద్రంలోని ట్రినిటి ఇంజినీరింగ్ కళాశాలలో పెద్దపల్లి టాస్క్ సెంటర్ సహకారంతో సెల్ఫ్ ఎంపవర్‌మెంట్(స్వీయ సాధికారత)పై శుక్రవారం ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ మేరకు టాస్క్ కో–ఆర్డినేటర్ డాక్టర్ కౌసల్య డిప్లొమా విద్యార్థులకు స్వీయ సాధికారతపై చైతన్యం పెంపొందించి, జీవిత లక్ష్యాలను సాధించే దిశగా ఉత్తేజ పరిచారు. అనంతరం కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడారు. కళాశాల వ్యవస్థాపకుడు దాసరి మనోహర్ రెడ్డి, చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి కార్యాచరణలో తమ కళాశాలలో చదువుతున్న ప్రతీ విద్యార్థి ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ మణి గణేష్, ఏవో సురేష్, రాజిరెడ్డి, టాస్క్ కో–ఆర్డినేటర్ మధుశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

ఫర్టిలైజర్‌సిటీ, డిసెంబర్ 6: గోదావరిఖని వన్‌టౌన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు వన్‌టౌన్ పోలీసులు శుక్రవారం నివారణ చర్యలు చెపట్టారు. రాజీవ్‌రహదారిపై జరుగుతున్న ప్రమాదాల నివారణ కోసం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుంచి మంథని రహదారిలో సింగరేణి మిలీనియం క్వార్టర్స్ వద్ద ఉన్న జంక్షన్ వద్ద స్పీడ్ బ్రేకర్స్, స్టాపర్స్, లైటింగ్ ఏర్పాటు, సిగ్నల్ సరిచేయడం, రేడియం స్టిక్కర్ల ఏర్పాటు చేశారు.

ఎన్టీపీసీలో డైరెక్టర్ పర్యటన

హెరిటేజ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న డైరెక్టర్ రవీంద్ర కుమార్

జ్యోతినగర్, డిసెంబర్ 6: ఎన్టీపీసీ ఆపరేషన్ డైరెక్టర్ రవీంద్ర కుమార్ రామగుండం ప్రాజెక్టులో శుక్రవారం పర్యటించారు. మొదటగా తెలంగాణ కోల్ భవన్‌కు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం 40 ఏళ్ల చరిత్ర కలిగిన రామగుండం ఎన్టీపీసీని వివరించే హెరిటేజ్ సెంటర్‌ను ప్రారంభించారు. తదనంతరం రామగుండం యూనిట్ 1, తెలంగాణ ప్రాజెక్టు కంట్రోల్ గదిని సందర్శించారు. అనంతరం డైరెక్టర్ ఎన్టీపీసీ పరిపాలన భవన్‌లో యువ ఎగ్జిక్యూటివ్, యూనియన్స్, అసోసియేషన్స్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఎన్టీపీసీ సాధించిన విజయాలు, వాటి ప్రాముఖ్యతపై చర్చించారు. శనివారం 100మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ సందర్శన, క్యూపీఆర్ మీటింగ్‌లో పాల్గొంటారు. ఇక్కడ ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(ఓఎస్) ఏకె మనోహర్, స్థానిక ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సౌత్ ఆర్ఈడీ కేదార్ రంజన్‌పాండు, జీఎంలు, ఉన్నతాధికారులు ఉన్నారు.

ఠాణాలో ఫిర్యాదు

జూలపల్లి, డిసెంబర్ 6 : అబ్బాపూర్‌లో గురువారం రాత్రి హిందువుల మనోభావాలను కించపర్చేలా వ్యవహరించారని మత ప్రచారకులపై గ్రామస్తులు జూలపల్లి ఇన్‌చార్జి ఎస్ఐ నరేశ్ కుమార్‌కు శుక్రవారం ఫిర్యాదు చేశారు. దాదాపు వంద మంది అన్య మతస్తులు డీజే శబ్దాలు పెట్టి వికృత నృత్యాలు చేస్తూ హిందూ దేవతామూర్తులను కించపర్చినట్లు గ్రామస్తులు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. హిందూ వ్యతిరేక కార్యక్రమాన్ని అడ్డుకుని పోలీసులకు సమాచారం ఇచ్చారు. యకులు కొప్పుల మహేశ్, గన్ను నర్సింహారెడ్డి, గన్ను వెంకటరెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, లక్మారెడ్డి, జంగం పర్శరామ్, తొంటి బీరయ్య, చిప్ప కిరణ్, నాగరాజు, సంపత్, కోటేశ్, అజయ్ పాల్గొన్నారు.

వైభవంగా పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ

కాల్వశ్రీరాంపూర్, డిసెంబర్ 6 : మండలంలోని పందిల్లలో ముదిరాజ్ కులస్తులు నూతనంగా నిర్మించిన ఆలయంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రస్థాపనోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు హాజరై అమ్మ వారికి పూజలు చేశారు. ముదిరాజ్ కులస్తులు ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, మాజీ జడ్పీటీసీ లు లంక సదయ్య, వంగళ తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు దాసరి లావణ్య రమేశ్, పొన్నమనేని దేవేందర్‌రావు, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు దాసరి మల్లేశ్, ఉపాధ్యక్షుడు కందుల మల్లేశ్, సభ్యులు బండి రవి, పోతరవేన మహేందర్, నూనె కన్నయ్య, అర్చకులు నిట్టూరి సతీశ్ శర్మ, ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, శ్రీ కోలేటి సత్తెమ్మ, భర్త. లక్ష్మయ్య, వయస్సు 62 సం||లు, వృత్తి. గృహిణి, నివాసం. ఇ.నెం. 3-57/బి, గ్రా||,మం|| తాడిచెర్ల (మలహర్‌రావు), జిల్లా జయశంకర్ (భూపాలపల్లి), షెడ్యూలు: రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్, జిల్లా పెద్దపల్లి, సబ్ జిల్లా మంథని జిల్లా ప్రజాపరిషత్ కరీంనగర్ మండల ప్రజాపరిషత్ మరియు రెవెన్యూ మండలం మంథని, పురపాలక సంఘం మరియు రెవెన్యూ గ్రామము మంథని, కోడ్ నెం. 026, బ్లాక్ నెం. 2 లో శ్రీపాదకాలనీలో ఆర్‌సిసితో కట్టబడిన ఇల్లు ఇ.నెం. 2-4/1/c/202 లో PTIN No. 1239105103, మొత్తము విస్తీర్ణము 120 చ.గజాలు సమానము 100.33 చ.మీటర్లు ఇందులో ఆర్‌సిసితో కట్టబడిన విస్తీర్ణము 594.0 చ.ఫీట్స్ మరియు ఖాళీ స్థల విస్తీర్ణము 54.0 చ.గజాలు సమానం 45.15 చ.మీటర్లు, లో కల ఈ హద్దులు.

తూర్పు: సిద్దం శివ గారి ఇల్లు
పడమర: యితరుల ఖాళీ స్థలం
ఉత్తరం: గుల్‌బమ్ కైలాసం గారి ఇల్లు
దక్షిణం: 20 ఫీట్ల రోడ్డు

కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నాక్లుయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ మంథని వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE AT : MANTHANI
O.S. NO. 26 OF 2024

Between:
Dandaveni Soundarya ...Plaintiff
and
The Tahasildar, Manthani & Others ...Defendants

To
1. The Tahasildar, Manthani
2. Dandaveni Laxmi, W/o. Lasumaiah R/o. Boinpeta Street, Manthani Village & Mandal, Peddapally District.
3. All concerned

NOTICE

Please take notice that the above named plaintiff have filed the above suit against you seeking for suit for Declaration. The same is stands posted to 09.12.2024 for your appearance. Therefore you are requested to be present before the above mentioned Court on 09.12.2024 at 10-30 A.M. in person or through an Advocate, failing which the matter will be decided in accordance with Law.

BY ORDER OF THE COURT
Sd/- **D. VIJAY KUMAR,** Advocate
Kamanpur, Peddapalli Dist. Cell: 99666 69954

మెకానికల్ ప్రపంచంలోనే ఎవర్ గ్రీన్ సబ్జెక్టు

మాట్లాడుతున్న ఆర్ఎఫ్‌సీఎల్ డిప్యూటీ జీఎం

రామగిరి, డిసెంబర్ 6: మెకానికల్ ఎప్పటికీ ప్రపంచంలో ఎవర్ గ్రీన్ సబ్జెక్టు అని ఆర్ఎఫ్‌సీఎల్ మెకానికల్ హెచ్‌వోడీ, డిప్యూటీ జీఎం రమేశ్ ఠాకూర్ అన్నారు. స్థానిక జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో మెకానికల్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఆర్థోబోటిక్స్, రోబోటిక్స్ రెండు రోజుల పాటు జాతీయ స్థాయి వర్క్‌షాపు శుక్రవారం ప్రారంభమైంది. కళాశాల ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్‌రెడ్డి అధ్యక్షతన ప్రారంభోత్సవ కార్యక్రమం జరగగా ముఖ్యతిథిగా రమేశ్ ఠాకూర్ హాజరై ఉత్తేజితంగా ప్రసంగించారు. ఇంజనీరింగ్‌లో మెకానికల్‌కు ప్రస్తుత కాలంలో ప్రాధాన్యత తగ్గినా విద్యార్థులు భయపడాల్సింది ఏమి లేదన్నారు. మెకానికల్ ఎప్పటికీ ప్రాధాన్యత కలిగిన సబ్జెక్టు అని చెప్పారు. సివిల్, ఎలక్ట్రికల్, మైనింగ్ లాంటి బ్రాంచ్‌లు మెకానికల్ కలిపి ఆధారపడినవే అన్నారు. మెకానికల్ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉందన్నారు. ప్రిన్సిపాల్ శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్ అంతా రోబోటిక్సో అన్నారు. రెండు రోజుల పాటు జరిగే వర్క్‌షాపు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఇన్నోవియన్స్ టెక్నాలజీకి చెందిన ట్రైనర్స్ సతీష్ పడినాల్, శేఖరాల్, ఫ్యాకల్టీ సలహాదారు స్వప్న, స్టూడెంట్ కో–ఆర్డినేటర్ లోకేష్, శ్రీనాథ్, లావణ్య, సంగీత, విద్యార్థులు పాల్గొన్నారు.

మహాగర్జన కరపత్రాలు విడుదల



కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

పెద్దపల్లి టౌన్, డిసెంబర్ 6: హైదరాబాద్‌లో జనవరి 19న నిర్వహించనున్న మాదిగల మహాగర్జన నిర్వహించనున్నట్లు భారీ బహిరంగ సభకు ఎస్సీలు తరలిరావాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం మహాగర్జన కర పత్రా లు విడుదల చేశారు. నాయకులు నిట్టూరి నంబ య్య, దుర్గాప్రసాద్, బాపు, మల్లయ్య, మొండి, అశోక్, రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

కారుణ్య నియామక ఉద్యోగుల రిపోర్టు

గోదావరిఖని, డిసెంబర్ 6: సింగరేణి మణుగూరుకు చెందిన కారుణ్య నియామక డిపెండెంట్ ఉద్యోగు లు ఈ నెల 4న నియామకపు ఉత్తర్వులు అందుకొని శుక్రవారం సింగరేణి ఆర్జీ–1లో ఉద్యోగ రిపోర్టు చేశారు. రామగుండం రీజియన్ 1 సీనియర్ పీఓ డీ శ్రావణ్‌కుమార్‌కు ఉద్యోగ నియామకపు రిపోర్టు ఉత్తర్వులను సమర్పించారు. ఈ సందర్భంగా పీవో శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ వీలైనంత త్వరగా వీరికి రామగుండం గనుల్లో వృత్తి విద్యా కేంద్రం ఎంవీటీసీలో శిక్షణ ఇప్పించనున్నట్లు తెలిపారు. నూతన డిపెండెంట్ ఉద్యోగులు పీవోకు పూల మొక్కను అందజే శారు. మణుగూరు ఏరియా మాజీ పర్సనల్ మేనేజర్ సీతారాం, డిపెండెంట్ ఉద్యోగులు ఎస్‌కే సిరాజుద్దీన్ బాబా, వెన్నం నాగరాజు, గంపల నిఖిల్, డీ శ్రీకాంత్, ఎండీ అదీబ్, పొగాకు వెంకట్, రమేశ్, ఎన్ వరుణ్‌కుమార్, అరుణ్‌కుమార్ పాల్ ఉన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

ఫర్టిలైజర్‌సిటీ, డిసెంబర్ 6: స్థానిక గంగానగర్‌లో గురువారం రాత్రి పీడీఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న టాటాఏసీ ట్రాలీ ఆటోను జిల్లా టాస్క్‌ఫోర్స్ సీఐ రమేశ్ ఆధ్వర్యంలో పోలీసులు పట్టుకున్నారు. మంచిర్యాల జిల్లా ఎన్టీఆర్ నగర్‌కు చెందిన టీ దర్శన్ పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా మహారాష్ట్రకు తరలిస్తుండగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. తదుపరి విచారణ కోసం టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆటో, నిందితుడిని గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులకు అప్పగించారు.

మానవత్వం చాటుకున్న హెల్పింగ్ హ్యాండ్స్



సాయం అందజేస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు

కమాన్‌పూర్,డిసెంబర్ 6: జూలపల్లి గ్రామానికి చెందిన గుర్రాల అర్జున్ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. బాధిత కుటుంబానికి ఎస్ఐ కొట్టె ప్రసాద్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా రూ.73వేల ఆర్థిక సహాయాన్ని హెల్పింగ్ హ్యాండ్ సభ్యులు అందజేశారు. అర్జున్ ఇటీవల ద్విచక్ర వాహనంపై నుంచి కిందపడగా తీవ్రంగా గాయపడ్డాడు. కరీంనగర్‌లో చికిత్స పొంది ఇంటికి చేరుకున్నాడు. మరోసారి ఆపరేషన్ చేయాల్సి ఉందని వైద్యు లు చెప్పారు. అందుకు రూ.5 లక్షల వరకు ఖర్చు అవుతుందని చెప్పడంతో కుటుంబ పరిస్థితి తెలుసుకొన్న హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు మానవతా దృక్పథంతో విరాళాలు సేకరించారు. సహకరించిన సభ్యులకు సంస్థ అధ్యక్షుడు నారగోని సతీశ్ కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా ఎవరైనా సాయం చేయాలనుకుంటే గుర్రాల స్వరూప సెల్ నంబర్ 9666905249కు పంపించాలని కోరారు. కార్యక్రమంలో మేడగోని విజయ్ గౌడ్, ఇనగంటి రోహిత్ రావు, సయ్యద్ జాకీర్, శ్రీనివాస్, సూరజ్ రావు, మల్యాల రమేశ్, రాజు, కల్వల వర ప్రసాద్, విజయ్, రాజు, ఇనగంటి నరేందర్, మల్లికార్జున్, దేవేందర్, చొప్పరి తిరుపతి, రవి పాల్గొన్నారు.